ChimataMusic.com
Patha Patala Parnasala

# నీ మది చల్లగా.. స్వామీ నిదురపో.. దేవుని నీడలో

చిత్రం: ధనమా? దైవమా? (1973)

పాడినవారు: సుశీల

సంగీతం: టి.వి. రాజు

గీత రచయిత: సి. నారాయణ రెడ్డి

---

పల్లవి:

నీ మది చల్లగా.. స్వామీ నిదురపో.. దేవుని నీడలో..

వేదన మరచిపో..

నీ మది చల్లగా

ChimataMusic.com

చరణం 1:

ఏ సిరులెందుకు.. ఏ నిధులెందుకు..

Patha Patala Parnasala

ఏ సౌఖ్యములెందుకు.. ఆత్మశాంతి లేనిదే

మనిషి బ్రతుకు నరకమౌను.. మనసు తనది కానిదే!

నీ మది చల్లగా.. స్వామీ నిదురపో.. దేవుని నీడలో..

వేదన మరచిపో..

నీ మది చల్లగా

చరణం 2:

చీకటి ముసిరినా.. వేకువ ఆగునా

ఏ విధి మారినా.. దైవం మారునా!

కలిమిలోన.. లేమిలోన.. పరమాత్ముని తలచుకో

నీ మది చల్లగా.. స్వామీ నిదురపో.. దేవుని నీడలో..

వేదన మరచిపో..

నీ మది చల్లగా

<u>చరణం 3:</u>

జానకి సహనము.. రాముని సుగుణము..

ఏ యుగమైనను నిలచె ఆదర్శము

వారి దారిలోన నడచువారి జన్మ ధన్యము

నీ మది చల్లగా.. స్వామీ నిదురపో.. దేవుని నీడలో..

వేదన మరచిపో..

నీ మది చల్లగా

ChimataMusic.com

Patha Patala Parnasala